


## ధనవంతులారా, జాగ్రత్త - Rich People, Beware

*యేసయ్య అధికార నామమునకు మహిమ కలుగును గాక!*

**మూలవాక్యం: లూకా 18:23 -** అతడు మిక్కిలి ధనవంతుడు గనుక ఈ మాటలు విని మిక్కిలి వ్యసనపడగా

ఒక ధనవంతుడైన వ్యాపారస్తుడు తన చివరి దినాల్లో చివరి క్షణాల్లో ఉన్నాడంట. కుటుంబీకులంతా ఆయన చుట్టూ చేరి ఆయన ఏం చెబుతాడో అని ఎదురుచూస్తూ వున్నారంట.

ఆయన – పెద్దకుమారుడు ఎక్కడ అని అడిగారంట, ఇదిగో నీ తల దగ్గర వున్నాడు అని చెప్పారంట. మరి రెండవ వాడు ఎక్కడ అని అడిగారంట, ఇదిగో నీ యెడమ వైపు చేతి దగ్గర అని చెప్పారంట. మూడవ వాడు ఎక్కడ అని అడిగారంట, ఇదిగో నీ కుడి చేతి వైపున అని చెప్పారంట. మరి నా భార్య ఎక్కడ అని అడిగారంట, ఇదిగో నీ కాళ్ల దగ్గర వుంది అని అన్నారంట.వెంటనే ఆ ధనవంతుడు మరి అంగడి దగ్గర ఎవరు వున్నారు? అందరూ ఇక్కడే వున్నారు అని చెప్పి ప్రాణం వదిలాడంట.

అదండీ సంగతి,తన ప్రాణం పోతూవున్నా, తన ధనమెక్కడ వుందో తన హృదయము,తన ప్రాణము అక్కడే కొట్టుమిట్టాడుతుంది. ఒకడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణం పోగొట్టుకుంటే వానికేమి లాభము ( లూకా 9 : 25 ). పరిశుద్ధ వాక్యం ధనవంతులకు వారి గుణలక్షణాలను బట్టి వారిని హెచ్చరిస్తోంది. అవేంటో  వాక్యంలో చూద్దాం.

*I.* మీలో ఉండకూడని లక్షణాలు:

1. ***Rash Answer*** – దురుసుగా ప్రత్యుత్తరమిచ్చుట:

   సామెతలు 18:23  దరిద్రుడు బతిమాలి మనవి చేసికొనును **ధనవంతుడు దురుసుగా ప్రత్యుత్తరమిచ్చును.**

2. ***Doesn't Care Poor*** - పేద వారిని కనికరించకుండుట:

   లూకా 16:20  **లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిట పడియుండి.**

3. ***Worry Listening Gods Words*** – వాక్యం వినేందుకు, పాటించేందుకు వ్యసన పడేవారు:

   లూకా 18:23  **అతడు మిక్కిలి ధనవంతుడు గనుక ఈ మాటలు విని మిక్కిలి వ్యసనపడగా,**

4. ***Nothing Lacks For Me :*** *నాకేమియు కొదువ లేదు అని చెప్పుకుంటాడు :*

   ప్రకటన 3:17- నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగకనేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు.




## II. పై లక్షణాలు ఉంటే ప్రతిఫలం:

1. ***Fall in Temptation*** – **శోధనలో పడిపోతావు:** 1 తిమోతికి 6:9 **ధనవంతులగుటకు అపేక్షించు వారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు.** అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును.

2. ***Goes Empty Handed*** – **వట్టి చేతులు మిగులును:** లూకా 1:53 ఆకలిగొనిన వారిని మంచి పదార్థములతో సంతృప్తిపరచి **ధనవంతులను వట్టిచేతులతో పంపివేసెను.**

3. ***Anxious to Punishment*** – **శిక్షను తప్పించుకోలేవు:** సామెతలు 28:20 నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును. **ధనవంతుడగుటకు ఆతురపడువాడు శిక్షనొందకపోడు.**
**Ex: లాజరు, ధనవంతుడు.**

4. ***Can't Sleep*** - **నిద్రపట్టదు:** ప్రసంగి 5:12 కష్టజీవులు కొద్దిగా తినినను ఎక్కువగా తినినను సుఖనిద్ర నొందుదురు; అయితే **ఐశ్వర్యవంతులకు తమ ధనసమృద్ధిచేత నిద్రపట్టదు.**

5. ***No Peace*** - **నెమ్మది ఉండదు:** సామెతలు 15:16 **నెమ్మదిలేకుండ విస్తారమైన ధనముండుటకంటె** యెహోవాయందలి భయభక్తులతో కూడ కొంచెము కలిగియుండుట మేలు.

6. ***Had to Hide*** - **దాగుకొనే పరిస్థితి వస్తుంది:** ప్రకటన 6:15,17 భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, **ధనికులును**, బలిష్ఠులును, ప్రతి దాసుడును, ప్రతి స్వతంత్రుడును కొండ గుహలలోను **మీరు మామీద పడి ఆయన సన్నిధికిని గొఱ్ఱెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగు చేయుడి అని పర్వతములతోను బండలతోను చెప్పుచున్నారు.**

7. ***Can not go to Heaven***- **పరలోకరాజ్య ప్రవేశం కష్టమౌతుంది:** మత్తయి 19:23 యేసు తన శిష్యులను **చూచి ధనవంతుడు పరలోకరాజ్యములో ప్రవేశించుట దుర్లభమని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

***Better Become Rich For The Lord – దేవుని కొరకు ధనవంతుడు కమ్ము:***

లూకా 12:21 **దేవునియెడల ధనవంతుడు కాక తనకొరకే సమకూర్చుకొనువాడు ఆలాగుననే యుండునని చెప్పెను**

## *ఎందుకంటే ?*

1. 2 కొరింథీ 8:9 మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురుగదా? **ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను**
2. **సత్ క్రియలు అనే ధనం: 1 తిమోతి 6:17–19** - ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగ దయ చేయు




దేవునియందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము రాబోవు కాలమునకు మంచి పునాది తమకొరకు వేసికొనుచు మేలుచేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యముగలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము.

3. **శ్రమ అనే ధనం: రోమా 2:9** - దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, మొదట యూదునికి గ్రీసుదేశస్థునికి కూడ, శ్రమయు వేదనయు కలుగును.

**ALERTS :**

- **యాకోబు 5:1** - ఇదిగో ధనవంతులారా, మీమీదికి వచ్చెడి ఉపద్రవములను గూర్చి ప్రలాపించి యేడువుడి.
- **లూకా 6:24,25** - అయ్యో, ధన వంతులారా, మీరు (కోరిన) ఆదరణ మీరు పొంది యున్నారు. అయ్యో యిప్పుడు (కడుపు) నిండియున్న వారలారా, మీరాకలిగొందురు. అయ్యో యిప్పుడు నవ్వుచున్నవారలారా, మీరు దుఃఖించి యేడ్తురు.

**కాబట్టి ప్రియ సంఘమా.....,**

**నీ ధనం నీ కొరకా ? దేవుని కోరకా ?**

యెహోవా దేవుడు సొలోమోనుకు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకోమన్నాడు. అప్పుడు సొలోమోను నాకు దీర్ఘాయువు, ఐశ్వర్యము, శత్రువుల ప్రాణమైనను వద్దు. న్యాయమును గ్రహించుటకు వివేకము అనుగ్రహించుమని అడిగాడు. అయితే దేవుడు నీవు అడుగని వాటిని కుడా నీకు దయచేయుచున్నానని చెప్పి వాటిని దయచేశాడు. **(1రాజులు4:4 -14).**

చాలా మంది ఆహారం కోసం, వస్తువుల కోసం, ధనం కోసం అడుగుతూ వుంటారు. అన్యజనుల వలె మనం వాటిని గూర్చి చింతించకూడదు. అడుగకూడదు. మనకేది అవసరమో అది ఆయనకు తెలుసు.ఆయన అనుగ్రహిస్తారు. మనం అడిగి తెలుసుకోవలసినవి మాత్రం అడుగకుండా వున్నాం.

అడుగుడి మీకియ్యబడును ; వెదకుడి మీకు దొరకును ; తట్టుడి మీకు తీయబడును **( మత్తయి 7 : 7 )** అని చెబుతూ లోకసంబంధమైనవి అడుగుతున్నాము. తన్ను అడుగువారికి ఎంతో నిశ్చయముగా పరిశుద్ధాత్మను దయచేయును **( లూకా 11 : 13 )** అని వాక్యం సెలవిస్తోంది. అద్భుతములు చేసే ఆత్మను అడుగకుండా, పొందకుండావున్నాం.

**పరలోకంలో మన కొరకు ధనం సమకూర్చుకుందాం. దేవుని కోసం ధనవంతులము అవుదాము. ఈ 40 రోజులు అలాంటి ప్రక్రియను దేవుడు మన మందిరాలలో మనకు మన సేవకుల ద్వారా నేర్పిస్తాడు.**

**నేర్చుకునేందుకు పరిశుద్ధాత్మ దేవుడు సహాయము దయచేయును గాక...... ఆమెన్..,,ఆమెన్....ఆమెన్....**